టెండర్ నెం. 10 దరఖాస్తు వెల రూ||.250/-

ఓం సాయి శ్రీ సాయి జయజయసాయి


# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రిజిష్టర్ నెం. 646/92)

దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060

ఫోన్ నెం: 040–24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566

www.saisansthan.in


## అరటి ఆకులు సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

సంస్థాన్ అవసరముల కొరకు అరటి ఆకులు సరఫరా చేయటకు ఆసక్తి గల వ్యక్తులు/ పార్టీల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ పి.ఆర్.ఓ కార్యాలయములో రూ|| 250/– చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములను సంస్థాన్ వెబ్‌సైట్ నుండి కూడా పొంద వచ్చును. వెబ్‌సైట్ www.saisansthan.in నుండి ధరఖాస్తు డౌన్‌లోడ్ చేయబడిన టెండరు ఫారంతో రూ||.250/-లు అదనంగా చెల్లించవలసిఉంటుంది. పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.15.03.2018 సా||.04:00 గం||ల లోపు సంస్థాన్‌లోని టెండరు బాక్స్‌లో వేయవలెను. అదే రోజు తేది. 15.03.2018 గురువారము సా||.5:30 ని||లకు ఈ టెండరు తెరువబడను. ఈ టెండర్‌ను , ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. నిత్యాన్నదానము కొరుకు ప్రతిదినము అరటి ఆకులు ఒక సంవత్సరము పాటు తేది. 01.04.2018 నుండి తేది. 31.03.2019 (12 నెలలు) ఫిక్స్‌డ్ రేట్ల పై అరటి ఆకులు, సరఫరా చేయవలెను.
3. అరటి ఆకులు సరఫరాలో నాణ్యత మరియు తాజాదనము పాటించవలసి ఉంటుంది.

4. అరటి ఆకులు అవసరాన్ని బట్టి ఒక రోజు ముందుగా తెలుప బడుతుంది.
5. అరటి ఆకులు అందజేసిన తరువాత భద్రతా సిబ్బందితో తనిఖీ చేయించుకోవలసివుంటుంది.
6. కోరిన నాణ్యత తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదెనా ఇతర కారణముల వలన అరటి ఆకులు సరఫరాను తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో ఒక గంటలలోపు తమ సరఫరాను వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి సరఫరాకి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.
7. సరఫరాదారులు, అరటి ఆకులు ఫిక్స్‌డ్ ధరలపై సరఫరా చేయవలెను.
8. సరఫరాదారులు, కోట్ చేస్తున్న అరటి ఆకుల ధరలు సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ వద్దకు రవాణా, మరియు ఏవైనా ఇతర ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి. ఒకసారి పేర్కొనబడిన ధర కాల పరిమితి పూర్తి అయ్యేంతవరకూ ఎటువంటి పరిస్థితులోను మార్చబడదు.
9. అరటి ఆకులు సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో సరఫరా చేయవలెను.
10. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత పరిమాణం మరియు తాజాదనము సరిచూసుకొని, అరటి ఆకులు ముట్టినట్టు ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు పొందవలెను.
11. సంస్థాన్ ట్రస్ట్ వారు అరటి ఆకులు ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో సంబంధించిన బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన పది పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పైకము మొత్తము జమచేయబడుతుంది.
12. నిర్దేశించిన రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో అరటి ఆకులు సరఫరా చేయలేకపోయినచో వారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసి వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.
13. సరఫరా దారుడు సంస్థాన్ ట్రస్ట్‌కు అరటి ఆకులు, సప్లై కొరకు ఒప్పందం అమలులో ఉండగా చట్ట వ్యతిరేక చర్యలలో పాల్గొన్నట్లు తెలిసినచో ఈ ఒప్పందం వెంటనే రద్దు చేసి EMD స్వాధీనపరచుకొనబడుతుంది.
14. సరఫరా మరియు నాణ్యత విషయములలో అవసరమైన ఏ నిబంధననైనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
15. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.

16. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

17. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D **రూ.5,000/-** (రూపాయలు ఐదు వేలు మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ , చారిటి దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున తీసుకొని జతపరచవలెను.

18. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు రు.**250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, చారిటి దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి తీసుకొని దరఖాస్తు రుసుం కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.

19. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను ఆమోదింపబడవు.

20. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు డిపాజిట్‌గా ఉంచబడుతుంది.

21. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై అరటి ఆకులు సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.

22. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశమును ట్రస్ట్‌బోర్డు కల్గచేస్తుంది. ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.

23. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.

24. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

కార్యవర్గము

ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్–500 060**

**ఫోన్: 24066566**

www.saisansthan.in

---

## అరటి ఆకులు సరఫరా కొరకు టెండర్ దరఖాస్తు.

| సరఫరా దురుని పాస్ పోర్టు సైజు ఫోటో |
|---|

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
(కాపీ జతపరచవలెను)

4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
(కాపీ జతపరచవలెను)

5. ధరావత్తు మొత్తం
రూ.________________
డి.డి. నెం.___________
తేది: ________________
బ్యాంక్ : _________________
శాఖ : _________________
చెల్లుబాటు అగు తేది:

6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
అకౌంట్ దారుని పేరు _______________________________________________

**బ్యాంక్ పేరు ______________________________**

**బ్యాంక్ బ్రాంచ్ పేరు ________________________**

**IFSC Code. _____________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, అరటి ఆకుల సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి అరటి ఆకుల సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం.

# అరటి ఆకులు సరఫరా చేయుటకు వివరములు

| క్రమ సంఖ్య | వివరములు | Qty | ధర |
|---|---|---|---|
| **1** | అరటి ఆకులు | **100** ఆకులకు | |
| **2** | అరటి ఆకులు | **1000** ఆకులకు | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా: